# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 218 | ఆదివారం 29-12-2024 | పేజీలు : 8 | వెల-6


సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

రాష్ట్రపతి ,ఉపరాష్ట్రపతి, ప్రధాని, లోకసభ స్పీకర్ , ప్రతిపక్ష నేత పలువురు దేశ విదేశా నేతలు మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులర్పించారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాడే మోసిన రాహుల్ గాంధీ







# ఇక సెలవు

## సంస్కరణల రారాజుకు కన్నీటి వీడ్కోలు

## నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు పూర్తి



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో డిసెంబర్ 28 పల్లె వెలుగు** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 92 గురువారం ఢిల్లీలోని ఎయిమ్స్ లో మరణించగా శుక్రవారం ఢిల్లీలోని నిగం బోద్ ఘాటులో ఆయన పార్థివ దేహానికి అధికార లాంఛనా లతో అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి. ఈ సందరరేగా మాజీ ప్రధాని భౌతికకాయానికి సైనిక అధికారులు నివాళు లర్పించారు .మాజీ ప్రధానికి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి .ఈ క్రమంలో నిగం బోద్ ఘాటుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఉపరాష్ట్రపతి జగదీప్ దన?డ్ నివాళులర్పించారు ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి . దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయాన్ని త్రివర? పతాకంతో కపి ఉంచారు ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీ ,కేంద్ర హెూమ్ మంత్రి అమీషా ఉపాధ్యక్షుడు జగదీష్ ధన్కర్ బోత్ బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా లోకసభ స్పీకర్ ఓం బిర్లా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కాంగ్రెస్ ఎంపీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు నేతల హాజరై నివాళులర్పించారు .ఈ సందరరేగా ప్రతిపక్ష నేత కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మ ృతదేహంతో వాహనంలో కూర్చొని మన్మోహన్ సింగ్ పాడెను మోసి అక్కడికి వచ్చి నివాళులర్పించారు. ఘాటు వద్ద కాంగ్రెస్ చీప్ ఖర్గే సోనియా గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కరా?టక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరై నివాళులర్పించారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియ నిమిత్తం భూటాన్ రాజు మారిషస్ విదేశాంగ మంత్రి దేశంలోని నాయకులందరూ నివాళులర్పించారు ,

## విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు...

ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై ఎక్స్ వేదికగా స్పందించిన చంద్రబాబు

మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపు

తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు అద్వితీయ త్యాగం చేశారన్న ముఖ్యమంత్రి

ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి ఆయన పేరు పెట్టడం అభినందనీయం అన్న సీఎం




విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలపై సీఎం చంద్ర బాబు నాయుడు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహించుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందరరేగా మాత ృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించాలని పిలుపునిచ్చారు. ఆ లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం అనేది ఆ మహానుభావుడు తెలుగు జాతి కోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివ ృద్ధి కోసం గణనీయ క ృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం అన్నారు.

### 7 న విచారణకు రండి..

## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

**ఇదే కేసులో ఏ2, ఏ3గా ఉన్న అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కూడా నోటీసులు**

**జనవరి 2, 3 తేదీల్లో రావాలని ఆదేశం**

**ఫార్ములా ఈ-రేసు కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఈడీ**




ఫార్ములా ఈ-రేసు కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీచేసింది. వచ్చే నెల 7న విచారణకు హాజరు కావాలని అందులో కోరింది.


-మిగతా2లో


## ఆ ముగ్గురి ఆత్మహత్యలో సంచలన విషయాలు వెలుగులోకి..!




-మిగతా2లో


## పవన్ కల్యాణ్ పర్యటనలో భద్రతా లోపం.. హెూం మంత్రి అనిత సీరియస్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మన్యం పర్యటనలో భద్రతా లోపంపై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ మన్యం పర్యటన సందరరేగా ఓ నకిలీ ఐపీఎస్ కలకలం రేపాడు. వై కేటగిరీ భద్రతలో ఉండే పవన్ చుట్టూ బలివాడ సూర్యప్రకాశ్ రావు అనే నకిలీ ఐపీఎస్ తిరిగాడు. ఐపీఎస్ యూనిఫాంలో ఉన్న ఆయనకు కొందరు పోలీసు అధికారులు సెల్యూట్ కొట్టి, ఫొటోలు కూడా దిగారు.

డిప్యూటీ సీఎం పర్యటనలో భద్రతా వైఫల్యం కలకలం రేపింది. దీనిపై హెూం మంత్రి అనిత ఫైర్ అయ్యారు. విచారణకు ఆదేశించారు.


-మిగతా6లో




**పవన్ మన్యం పర్యటన సందరరేగా భద్రతా వైఫల్యం**

**పవన్ చుట్టూ తిరిగిన నకిలీ ఐపీఎస్**

**విచారణకు ఆదేశించిన వంగలపూడి అనిత**

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం !







**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 28 : పల్లె వెలుగు** జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం రోజు కడప లోని రిమ్స్ ఆసుపత్రిలో గాలివీడు ఎంపిడివో ను పరామర్శించేందుకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయం కు ఉదయం 11.48 గంటలకు చేరుకున్న గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది.

కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, పీఆర్ కమిషనర్ కృష్? తేజ, పి ఎస్ టు డిప్యూటి సి యం మధుసూదన్, కడప ఆర్డీ ఓ జాన్, ఇర్విన్, కమలాపురం ఎమ్మెల్యే కృష్? చైతన్య రెడ్డి రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, సికె దిన్నె తహసీల్దార్ నాగేశ్వర రావు ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి రిమ్స్ ఆసుపత్రికి ఉదయం 11.52 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# కూటమి ప్రభుత్వం లో అధికారుల పై దాడులు చేస్తే సహించేది లేదు.



## కడప రిమ్స్ వద్ద మీడియాతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**వైయస్సార్ జిల్లా, కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 28: పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వంలో అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

కొందరి దాడిలో గాయపడి కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి శనివారం పరామర్శించారు.

ఈ సందర్భంగా రిమ్స్ వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.... ప్రభుత్వ ఉద్యోగిపై వైసీపీ నేత దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం తమది కాదని హెచ్చరించారు. ఆధిపత్యం, అహంకారంతో జరిగే దాడులను అడ్డుకుంటామన్నారు. ఎస్సి, ఎస్టీ కులాలకు సంబంధించిన అధికారుల పై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎంపిడివో పై దాడి హేయనీయమైన చర్య అని పేర్కొన్నారు. ఎంపిడీవో కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రిటైర్డ్ అయినా కూడా వదిలిపెట్టమని ఎంపిడివో కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇలాంటి ఘటనలను సహించేది లేదన్నారు.

పోలీసులే కాదు జనం కూడా ఇలాంటి దాడులపై వాటిపై స్పందించాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇప్పటికే జిల్లా ఎస్పీ కి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎంపిడివో పై దాడి చేసిన ఒక న్యాయవాది అని, చట్టాలు తమకు తెలుసని ఇష్టం



వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. సింహాద్రిపురంలో రైతు కుటుంబం ఆత్మహత్య పై సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించామని, రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు డా.శ్రీధర్ చెరుకూరి, చామకూరి శ్రీధర్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్? చైతన్య రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎస్పీ విద్యాసాగర్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా హైందవ శంఖారావం

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 28 .పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ లో హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి లక్ష్యం గా జనవరి5 న విజయవాడలోని గన్నవరం సమీపంలో గల కేసరపల్లి గ్రామంలో లక్షలాది మంది హిందువులతో ఒక భారీ బహిరంగ సభ హైందవ శంఖారావంలి నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధీనం నుండి హిందువులు దేవాలయాలను నిర్వహించుకునే విధంగా దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమం ప్రారంభమైందని విజయవాడ అందుకు వేదిక కాబోతుందని పేర్కొన్నారు.అదేవిధంగా హైందవ శంఖారావం రవాణా ప్రముఖ్ రాంప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లు 1897లో ప్రవేశపెట్టిన ఎండోమెంట్ చట్టాన్ని ఇప్పటికీ అవలంబించడం సరి కాదని తిరిగి రాజకీయ కబంధహస్తాల నుండి హిందువులే నిర్వహించుకునే విధంగా , దేవాలయ హుండీలో వేసిన కానుకలు హిందూ దేవాలయాలకు ధూప దీప నైవేద్యం నోచుకోని వాటికి




ఉపయోగించాలని దేవాలయ ప్రాంగణంలో వ్యాపారం చేసేవాళ్లు హిందువులే అయి ఉండాలని, దేవాలయాల పై దాడులు సాధుసంతులపై దాడులు, గోవులపై దాడులు చేసే వారి పైన కఠిన చట్టాలు చేయాలని పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా వందల సంఖ్యలో వాహనాలు విజయవాడకు చేరుకుంటున్నాయని , లక్షలాదిమంది ఆ సభలో పాల్గొంటారని నంద్యాల జిల్లా నుండి వెళ్లే ప్రతి వాహనదారుడు రవాణా రాంప్రసాద్ వద్ద వాహన పాస్ తీసుకుని వెళ్లినట్లయితే విజయవాడలో పార్కింగ్ కు అనుమతి ఉంటుందని , ప్రతి టోల్గేట్ దగ్గర ఎటువంటి ఆటంకాలు ఉండవని రాంప్రసాద్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు , కమ్మయ్య , నాగరాజు , శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ముగ్గురి ఆత్మహత్యలో సంచలన విషయాలు వెలుగులోకి..!

**చెరువులో ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్, మరో యువకుడి మృతదేహాలు**

**ఆత్మహత్యకు ముందు వరకూ గంటల తరబడి ఫోన్ లో మాటలు**

**ఎస్ఐ, కానిస్టేబుల్ మధ్య వివాహేతర సంబంధం**

**అంతకుముందు నుంచే కంప్యూటర్ ఆపరేటర్ తో కానిస్టేబుల్ ప్రేమ వ్యవహారం**

తెలంగాణవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆ ముగ్గురి ఆత్మహత్య ఘటనలో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. ట్రిపుల్ డెత్ కేసులో చిక్కుముడులు వీడనున్నాయి. భిక్కనూర్ ఎస్ఐ సాయి కుమార్, బీబీపేట మహిళా కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ముగ్గురూ అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, వారి ఆత్మహత్యకు కారణాలేంటనే విషయంలో గందరగోళం నెలకొంది. ముగ్గురూ చనిపోవడం, ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన వారు ఎవరూ లేకపోవడంతో పాటు మృతులకు సంబంధించిన ఫోన్లు లాక్ ఓపెన్ కాకపోవడంతో ఈ కేసు పోలీసులకు పజిల్ గా మారింది.

మృతుల కుటుంబ సభ్యులను, వారితో పనిచేసిన సిబ్బందిని ప్రశ్నించి వివరాలు రాబడుతున్నారు. ముగ్గురి ఫోన్లను తెరిచేందుకు విఫలయత్నం చేశారు. వారి బ్యాంక్ ఖాతాలు, లాకర్లను తెరిస్తే ఏదైనా క్లూ దొరకవచ్చని భావిస్తున్నారు. ఇందుకోసం ఉన్నతాధికారుల అనుమతి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్ కాల్ డేటా పరిశీలించగా చనిపోయిన రోజు ముగ్గురూ గంటల తరబడి మాట్లాడుకున్నట్లు బయటపడిందని పోలీసులు చెప్పారు. శృతి, నిఖిల్ ల మధ్య ఇటీవల వాట్సాప్ లో ఆత్మహత్యకు సంబంధించి చర్చ జరిగినట్లు అధికార వర్గాల సమాచారం.

ఎస్ఐతో బంధం.. మరొకరితో ప్రేమ

బీబీపేట ఎస్ఐగా వచ్చిన సాయి కుమార్ మంచి వ్యక్తి అని, అందరితో కలుపుగోలుగా ఉంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. విధినిర్వహణలో కానిస్టేబుల్ శృతితో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసిందని అన్నారు. శృతికి వివాహం అయినప్పటికీ విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటోందని చెప్పారు. ఎస్ఐ సాయి కుమార్ తో బంధం కన్నా ముందే శృతి కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ తో ప్రేమ వ్యవహారం నడిపిందని సమాచారం.

ఈ విషయం ఎస్ఐకి తెలిస్తే తనకు ప్రమాదమని భావించిన శృతి.. నిఖిల్ ను ఎస్ఐ సాయి కుమార్ కు దగ్గర చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరికీ కామన్ ఫ్రెండ్‌లా ఉంటే తను సేఫ్‌గా ఉండొచ్చనే ఉద్దేశంతో ఈ ఆలోచన చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో సాయి కుమార్ కు భిక్కనూరుకు బదిలీ కావడంతో శృతితో గ్యాప్ పెరిగిందన్నారు.

ఆ తర్వాత శృతి, నిఖిల్ ల ప్రేమ వ్యవహారం తెలియడంతో సాయి కుమార్ ఇద్దరినీ నిలదీశారని, ఈ విషయంపై మాట్లాడుకోవడానికే ముగ్గురూ అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు దగ్గర కలిశారని అధికారులు భావిస్తున్నారు. మాటామాటా పెరగడంతో బెదిరించేందుకు శృతి ముందుగా చెరువులో దూకి ఉండవచ్చని, ఆ తర్వాత నిఖిల్ కూడా దూకడంతో ఆందోళనకు గురైన ఎస్ఐ సాయి కుమార్ కూడా ఆత్మహత్య చేసుకుని ఉంటాడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**అమరావతి, చీఫ్ బ్యూరో డిసెంబర్ 28 పల్లె వెలుగు** కడప జిల్లా దిద్దేకుంట గ్రామంలో రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పొలంలోనే భార్యాబిడ్డలతో కలిసి రైతు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వైఎస్ఆర్ జిల్లాలో పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం దిద్దేకుంట గ్రామానికి చెందిన నాగేంద్ర (40) వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నాడన్నారు. శుక్రవారం రాత్రి తన భార్య వాణి (38), కుమార్తె గాయత్రి (12), కుమారుడు భార్గవ్ (11)తో కలిసి నాగేంద్ర ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందన్నారు. రైతు కుటుంబం ఆత్మహత్యపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇన్చార్జి ఎస్పీ విద్యా సాగర్ నాయుడుతో ఫోన్లో మాట్లాడామన్నారు. తక్షణమే రైతు కుటుంబం ఆత్మహత్య గల కారణాలను విచారించాలని ఆదేశించామన్నారు. బాధిత రైతు కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని ఆ ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# చట్ట వ్యతిరేకంగా మద్యం పై ప్రకటన ఇచ్చిన హోటల్ యాజమాన్యం.




**ఆత్మకూరు, డిసెంబర్ 28 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలో కర్నూల్ రోడ్ లోని నాగమణి హోటల్ యాజమాన్యం

డిసెంబర్ 31, జనవరి 1 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొనే వేడుకలు కోసం వచ్చే కస్టమర్లను వ్యాపార పరంగా ధనార్జన కోసం ఆకట్టుకునేటందుకు నాగమణి హోటల్ యజమాని వినూత్న ప్రయత్నం లో భాగంగా

మటన్ బిర్యానీ, చికెన్ బిర్యాని కొన్నవారికి ఒక క్వాటర్ మద్యం బాటిల్ ఉచితంగా ఇస్తామంటూ సోషల్ మీడియాలో హోటల్ యజమాని ప్రకటన చేయడంతో ఆత్మకూరు పట్టణంలో ఈ ప్రకటన మందు బాబులకు హుషారు ఎక్కించి హల్చల్ చేయడంతో పాటు

సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్ కావడంతోహోటల్ యజమానిని పోలీస్ స్టేషన్ కు పిలిపించిన పోలీసులు

చట్ట విరుద్ధంగా.. మద్యం బాటిల్లు ఎలా ఇస్తావంటూ యజమానికి కౌన్సిలింగ్ ఇచ్చి. సోషల్ మీడియాలో ప్రచారం కోసం పెట్టిన పోస్టును తొలగింప చేసి ఎవరైనా చట్ట విరుద్ధంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు.

## 7 న విచారణకు రండి..

# కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డికి కూడా నోటీసులు జారీ అయ్యాయి. అరవింద్ కుమార్, బీఎల్ఎన్‌రెడ్డిని వరుసగా జనవరి 2, 3 తేదీల్లో విచారణకు పిలిచింది.

ఈ కేసులో కేటీఆర్ ఏ1గా, అరవింద్ కుమార్ ఏ2గా, బీఎల్ఎన్‌రెడ్డి ఏ3గా కేసు నమోదు చేసిన ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఇదే కేసులో ఈడీ మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభించింది. ఫార్ములా ఈ-రేసు కేసులో అనేక ఉల్లంఘనలు జరిగాయన్నది ఏసీబీ వాదన.

2022లో తొలిసారి జరిగిన ఒప్పందంలో గవర్నర్ అనుమతి తీసుకోలేదని, 2023లో చేసుకున్న ఒప్పందంలో ఒక అడుగు ముందుకు వేసి విదేశీ కరెన్సీ రూపంలో నిధులు చెల్లించడం పూర్తిగా నేరపూరిత చర్యేనన్నది ఏసీబీ వాదన. మొత్తం రూ. 54.9 కోట్లను కేటీఆర్ ఆదేశాలతోనే ఖర్చు చేశారని ఏసీబీ ధ్రువీకరించింది.

# కరెంటు చార్జీల పై వైసిపి పార్టీ అసత్య ఆరోపణలు.

## కరెంటు చార్జీల బాదుడు వైఎస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమం పై టిడిపి నేతల మండిపాటు.

**నందికొట్కూరు డిసెంబర్ 28 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపుదల చేసిందని, వైసీపీ జగన్ పోరుబాట ఒక బూటకమని, ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే కూటమి ప్రభుత్వ పాలన నిబద్ధతపై బురదజల్లే కార్యక్రమమని, వైసిపి వారు చేసే ఆరోపణలో నిజం లేదని వైసిపి పార్టీని ప్రజలు విశ్వసించ పరిస్థితిలో లేరని టిడిపి మండల కన్వీనర్స్ వీరం ప్రసాద్ రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు షకీల్ అహ్మద్,యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ లు విమర్శించారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోనే స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు విద్యుత్ చార్జీల పెంపు అంటూ చేపట్టిన వైసిపి పోరుబాట కార్యక్రమంపై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. గతంలో మునుపెన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో రైతన్నలు సామాన్య ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్న విషయాన్ని వైసిపి పార్టీ జీరి?ంచుకోలేకపోతుందన్నారు. గత ఎన్నికల్లో ఎన్ డి ఏ కూటమి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథక హామీలు తూచా తప్పకుండా నెరవేస్తున్నటువంటి పాలన చంద్రబాబు పాలన అని వారు పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడా విద్యుత్ ఛార్జీలు పెంచిన దాఖలాలు లేవని వైసీపీ చేస్తున్న ఆరోపణలు అసత్య ఆరోపణలన్ని వారు ఖండించారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్, వ ృద్ధాప్య, వితంతు,వికలాంగుల పింఛన్లు పెంపుదల ఇచ్చిన హామీలో భాగమైన విషయాన్ని వైసిపి గుర్తుంచుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు అందుతున్న ఉచిత విద్యుత్ అమలవుతుందని, ప్రజల్లో ఎక్కడ కూడా ప్రభుత్వంపై వ్యతిరేక భావన లేదన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన వైసీపీ పార్టీ సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేయడం హాస్యాస్పదమని




దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టేసిన వైసీపీ జగన్ పాలన ప్రజలు ఎవరు మరువలేదన్నారు. నేడు తమ అధినేత ఎన్డీఏ కూటమి సియం చంద్రబాబు నాయకత్వంలో సిసి రోడ్లు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పన పథకాలు అందిస్తూ ముందుకు వెళు న్నామన్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్లోకెళితే ఎవరు విశ్వసించరు అన్న విషయాన్ని వైసిపి పార్టీ వారు గుర్తించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మానుపాడు అశోక్ టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, ఆర్ట్ శ్రీను,సౌదీ చాంద్బాషా, కళాకర్,నిమ్మకాయల రాజు, సంపత్,తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ కుమార్, ప్రేమ్ లాల్, పట్టణ మహిళ నాయకురాలు డాక్టర్ మీనాక్షి, పాల్గొన్నారు.

## 10 లీటర్లు నాటు సారా స్వాధీనం, వ్యక్తి అరెస్టు కేసు నమోదు.



**నందికొట్కూరు డిసెంబర్ 28 పల్లె వెలుగు** కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో నాటుసార విక్రయిస్తున్నారన్న సమాచార మేరకు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్సై జఫ్రుల్లా, సిబ్బందితో కలిసి దాడులు కొనసాగించారు. ఆకస్మికంగా జరిపిన దాడుల్లో నాటసార విక్రయిస్తున్న షికారి అర్జున్ (39)ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి పది లీటర్ల నాటు సార స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సార తయారుచేసిన విక్రయించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. ఈ దాడుల్లో నందికొట్కూర్ ఎక్సైజ్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్ శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుల్స్ శివన్న, సుధీర్ కుమార్, మధు ప్రసాద్ పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



**మహానంది డిసెంబర్ 28 పల్లె వెలుగు** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మహానంది తహసీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి ఆలయం ఆవరణలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.అనంతరం ప్రజలు నుంచి పలు అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను నిశితంగా పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర రెడ్డి,ఆర్.ఐ వెంకట సుబ్బారావు,టిడిపి మండలాధ్యక్షుడు ఉల్లి మధు,వీఆర్వోలు,గ్రామ సర్వేయర్లు,పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి జర్నలిస్టులకు క్రీడలు అవసరం
## రాష్ట్ర జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్

**మహానంది ప్రతినిధి డిసెంబర్ 28 పల్లె వెలుగు** జిల్లాల వారీగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సతీష్ బాబు శనివారం నంద్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోళ్ళ సతీష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రతిరోజు తమ విధి నిర్వహణలో నిత్యం వార్తల సేకరణలో ఒత్తిడికి లోనై ఉంటారని, వారందరికీ మానసిక ఉల్లాసానికి ఆటవిడుపుగా జర్నలిస్టులు క్రీడల్లో కూడా తమ ఉనికిని సత్తాను చాటుకునేందుకు క్రీడలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా



ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలలో క్రీడా కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో జర్నలిస్టు క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు మహానంది చేరుకొని మహానందిస్వరుని దర్శించుకున్న రాష్ట్ర ప్రతినిధులు ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు కర్నూలు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిట్టం నాగవర్ధన్ రెడ్డి జర్నలిస్టులు పాల్గొన్నారు

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది డిసెంబర్ 28 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన మహానందీశ్వర స్వామి గరాలేయం ఎదురుగా ఉన్న నందీశ్వరునికి మార్గశిర మాసం బహుళ త్రయోదశి పురస్కరించుకొని ప్రదోషకాల నందీశ్వర అభిషేకం వైభవంగా నిర్వహించారు.ముందుగా ఆలయ వేద పండితులు,అర్చకులు గణపతిపూజ,పుణ్యాహవాచనం,నవదేవతాధ్యానం పీఠపూజా,అనంతరం పాలాభిషేకం,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకార్చనలు,హారతి పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల భక్తులు నందీశ్వర అభిషేకంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప /పులివెందుల, చీఫ్ బ్యూరో డిసెంబర్ 28 పల్లె వెలుగు** సింహాద్రిపురం మండలం దిద్దేకుంట గ్రామంలో రైతు నాగేంద్ర కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం.. బాధాకరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.

శనివారం మధ్యాహ్నం పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల జీజీహెచ్ మార్చురీకి వచ్చిన.. రైతు కుటుంబ సభ్యుల మ ృత దేహాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించి అక్కడికి వచ్చిన రైతు కుటుంబ సమీప బంధువులతో మాట్లాడారు. రైతు కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థితిగతులు, వ్యవసాయంలో లాభనష్టాలు.. ఆత్మహత్యకు దారితీసిన ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలను అడిగి తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొలంలోనే భార్యాబిడ్డలతో కలిసి రైతు ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు మొత్తం ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడం.. చాలా బాధాకరం అని, ఆర్థిక ఇబ్బందులు, రుణ ఒత్తిళ్లు లాంటి సమస్యలు ఉంటే.. అధికారుల ద ృష్టికి తీసుకువచ్చి ఉంటే... సామాజిక బాధ్యతగా ఆత్మహత్యా ప్రయత్నాన్ని ఆపడం జరిగేదన్నారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం ద్వారా, రైతు కుటుంబం ఆత్మహత్య గల కారణాలను పూర్తి స్థాయిలో విచారించి.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో.. పులివెందుల ఇంచార్జి ఆర్డీవో చిన్నయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, జీజీహెచ్ వైద్యాధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.



## ఎంపీడీవో జవహర్ బాబు పై హేయమైన చర్య

### ఎంపీడీవో మహబూబ్ ఖాన్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 28, పల్లె వెలుగు** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి జవహర్ బాబు పై దాడి హేయమైన చర్య అని ఆళ్లగడ్డ ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్ అన్నారు. ఎంపీడీవో జవహర్ బాబు పై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం ఆళ్లగడ్డ ఎం పి డి ఒ కార్యాలయం వద్ద సిబ్బంది నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏవో, సీనియర్ అసిస్టెంట్, ఉపాధిహామి ఎపిఎమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు లో విషాదం

**వెలుగోడు డిసెంబర్ 28 పల్లె వెలుగు**



వెలుగోడు గ్రామంలో ఊరికి చివరలో ఉన్న రామసముద్రం చెరువు సమీపంలో మేతకు వెళ్ళిన ఆవు తాగునీటి కోసం పంట కాలువ లోకి దిగి బురద ఉండడంతో ఇరుక్కుపోయి మ ృతి చెందినట్లు యజమాని తెలిపారు. దీంతో గ్రామంలో విషాదం అలుముకుంది

## మహానందీశ్వరునికి రూ.9.10 లక్షల ఆదాయం

**మహానంది,డిసెంబరు 28 పల్లె వెలుగు :-** మహానందీశ్వర స్వామివారికి బహిరంగ వేలాల ద్వారా 9 లక్షల 10 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి తెలిపారు.శనివారం మహానంది దేవస్థానంలో బహిరంగ వేలాలు నిర్వహించారు.ఆలయంలో స్వామి అమ్మవారికి సమర్పించిన పూలతో తయారు చేసిన అగరబత్తిలను విక్రయించుకునేందుకు నరసరావుపేట కనుమర్లపూడి మస్తాన్ రావు 9లక్షల 10వేల రూపాయలకు దక్కించుకున్నారు. నందీశ్వర కంకణాలు సరఫరా చేసేందుకు ఓం శ్రీసాయి స్టోర్స్ వారు 2 రూపాయలతో సరఫరా చేసేందుకు హక్కును పొందారని తెలిపారు.ల్యామినేష ఫొటోలు,పులిహోరా,లడ్డు తయారు చేసేందుకు,వివిధ రకాల రసీదు బుక్ లు సరఫరా చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏఈఓ మధు,ఆలయ పర్యవేక్షకుడు శశిధర్ రెడ్డి,మల్లయ్య,దేవస్థానం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన ఎస్పీ



### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 28 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలం, దిన్నేదేవరపాడు గ్రామ దగ్గర ఉన్న జగన్నాథగట్టు సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో జిల్లాలోని పోలీసు అధికారులు 2024 సంవత్సరంకు గాను ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని ఫిస్టల్ ద్వారా ఫైరింగ్ సాధన చేశారు.పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు.

ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు.ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , జిల్లా సాయుధ బలగాల అడిషనల్ లెఫ్ట్ చంద్రబాబు , డిఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, రామంజి నాయక్, రవికుమార్ ,శ్రీనివాస్ లు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ శ్రీనివాసులు నాగభూషణం మరియు జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాధినిరోధక టీకాల కార్యక్రమము

### మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు



కర్నూలు పల్లె వెలుగు ఘనంగా వ్యాధి నిరోధక కార్యక్రమం నిర్వహించారు.శని వారము కర్నూలు నగరంలోని ముజఫర్ నగర్ - పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓల్డ్ కల్లూరు ఊరి వాకిలి దగ్గర జరుగుచున్న వ్యాధినిరోధక టీకాల కార్యక్రమములో మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు పాల్గొని గరిణీలకు ,బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం మాట్లాడుతూ మహిళా గరమేు దాల్చిన నాటి నుంచి బిడ్డ పుట్టి ఎదిగే వరకు అనుక్షణం కంటికి రెప్పల కాచి వారు అనారోగ్యపాలు పడకుండా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యసిబ్బందికిసూచించినారు.అనంతరం .గరిణీలకు ,బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించినారు, గరిణీలు ఆకుకూరలు,పండ్లు,పాలు వంటి బలమైన పోషక విలువలగల ఆహారాన్ని తీసుకోవాలని సూచించినారు.రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు.

గరస్థే సమయంలో ధనుర్వాతం బారి నుండి రక్షణ కొరకు 2 దోసూలు టి.డి. వాక్సిన్ వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ,డిప్యూటీ డెమో చంద్ర శేఖర్ రెడ్డి , ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి , సచివాలయ ఆరోగ్య కార్యకర్త మంజుళ ఆషా కార్యకర్త ప్రసన్న లక్ష్మి మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# శిథిలావస్థ కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు



### రహదారులపై మురుగునీరు రాకూడదు
### పూడికతీత పనుల్లో ఆలస్యంగా చేయొద్దు
### నగరపాలక సంస్థ ఎస్.రవీంద్ర బాబు

కర్నూలు పల్లె వెలుగు నగరంలో శిథిలావస్థకు చేరిన కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన బుధవారపేటలోని పలు కాలనీల్లో పర్యటించారు. స్థానికులతో కలియతిరిగి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేపల గుంత మైదానంలో చేపట్టిన గ్రావెల్, నడకబాట వంటి అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజల ఉపయోగార్థములోకి తీసుకోరావాలని ఆదేశించారు. కాలువల్లో నీరు ప్రవాహానికి తక్కువ సామర్థ్యం ఉన్న కల్వర్టుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. కొళాయి కనెక్షన్ల కోసం రహదారులపై తీసిన గుంతలపై ప్యాక్ వర్క్ పనులు చేపట్టాలని సూచించారు. పలు కాలనీల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. క్రమం తప్పకుండా ప్రతీ మురుగు కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ మురుగునీరు రహదారులపైకి రాకూడదని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి, ఆహర రుచి, పరిసరాల శుభ్రతపై ఆరా తీశారు.



కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, ట్రైనీ ఏఈ రాంమోహన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులు దైవంతో సమానం

### ఆర్థిక స్తోమత లేక దాతల సహాయం అడుగుతున్న వైనం
### -నంద్యాలలో జరిగిన కన్నీటి సంఘటన



నంద్యాల బ్యూరో . డిసెంబర్ 28 . పల్లె వెలుగు నంద్యాలలోని సాయిబాబా నగర్ పార్కు దగ్గర ఉన్న శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న నాగరాజ్ శర్మ గారి ఒక్కగానొక్కకూతురు.ఈమె పేరు నందిని..ఈమె కు బ్రెయిన్ నిమోనియా, నంద్యాలలోని శాంతిరాం హాస్పిటల్ లో ఐసియూ లో ఉన్నారు..పూజారి హాస్పిటల్ నుంచి కాల్ చేశారు.. ఈమె బ్రెయిన్ కి ఇంజక్షన్స్ ఇస్తున్నారు ట్రీట్మెంట్ రెస్పాండ్ అవుతుంది కానీ మా దగ్గర అంత ఆర్థిక స్తోమత లేదు అని బాధపడుతున్నారు.ఇది ప్రాణం టైం కు ట్రీట్మెంట్ ఇప్పిస్తేనే తొందరగా రికవరీ కాగలరు.. ఈమెకు 4సంవత్సరాల పాప ,2 సంవత్సరాల బాబు.... (పూజారి కి కాల్ చేస్తే, ఏం చేస్తాం అమ్మ తల్లిదండ్రులైన ఇద్దరం డబ్బులు లేక బయట కూర్చుని ఏడుస్తూ ఉన్నాము అని అన్నారు. ఆ మాట చాలా బాధనిపించింది.మానవత్వం ఉన్న మనుషులుగా మన చేతనైనంత సహాయం చేసి అందరం ఆదుకుందాం.ఎక్కువ మొత్తంలో వీళ్ళకి ట్రీట్మెంట్ కి అవసరమని చెప్పారు. గ్రూపులో కూడా షేర్ చేస్తారని ఆశిస్తూ నంద్యాల ఆత్మీయత స్వఛరేద సేవా సంస్థ, వ్యవస్థాపకురాలైన స్వాతి ఫోనేపే నెంబర్.9866982871..

### బాల అకాడమీ పాఠశాలలో ఆసక్తికరంగా కాషాయ రంగు ఆక్టివిటీ



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 28 . పల్లె వెలుగు నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల నందు “రంగులు-ప్రత్యేకతలు” అనే కార్యక్రమంలో భాగంగా శనివారము కాషాయరంగుఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా పాఠశాల చిన్నారులు కాషాయ రంగు దుస్తులు ధరించి,కాషాయ రంగు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా కాషాయరంగు ఆక్టివిటీని జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం. జి.వి.రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ కాషాయ రంగును యోగులు, మునీశ్వరులు ధరిస్తారు. కాషాయ రంగు వివేకాన్ని, పెంచుతూ ఆత్మ పరిశీలన చేసుకోవడానికి మరియు సమానత్వానికి,ప్రశాంతతకు, ఉత్సాహానికి, చలాకీగా ఉండటానికి మరియు మంచి ఆరోగ్యాన్ని చేకూరుస్తుంది. ఇంత విశిష్టత కలిగిన కాషాయ వర?ం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత చిన్నారులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల లో డ్రగ్ సైబర్ నేరాలు అవగాహనా సదస్సు

నంద్యాల బ్యూరో. డిసెంబర్ 28 .పల్లె వెలుగు ):యువజన సర్వీసుల శాఖ-సెట్కూరు ఆధ్వర్యంలో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల నందు మత్తు పదార్థాల వినియోగం - వాటి అనర్థాలు, మహిళలపై లైంగిక వేధింపులు, మహిళలు బాలికల అక్రమ రవాణా, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ అనే అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి రెడ్డీ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం, మహిళలపై లైంగిక వేధింపులు, సైబర్ క్రైమ్ నేరాలు ఎక్కువయ్యాయని ముఖ్యంగా విద్యార్థులు, యువత ఎక్కువ బలి అవుతున్నారని అందరు అప్రమత్తంగా ఉండాలని అలాగే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు నిరంతరం మనకు మార్గదర్శకం చేస్తుంటారని, వారి సూచనలు పాటించాలని తల్లి దండ్రులకు తలవొంపులు తీసుకొని వచ్చే పనులు చేయవద్దని ప్రేమ, చెడు స్నేహాలు వంటి వాటికి దూరంగా ఉండాలని కోరారు.తదుపరి అఖిల ప్రోహిబిషన్ ఎక్సజ్ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బాలికలు, మహిళలు విపత్కర పరిస్థితులలో భయపడకుండా ధైర్యంగా తిరుగబడాలని, సైబర్ నేరాలు, డ్రగ్ వలన అనర్థలు మొదలగు వాటిపై విపులంగా వివరించారు.మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ సునీత, లక్ష్మి మొదలగువారు మాట్లాడుతూ మహిళలపై వేధింపులు సైబర్ క్రైమ్ నేరాలు మీ దృష్టికి వచ్చిన లేదా మీకు జరిగినపుడు ప్రభుత్వం ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన 181, 1098, 1930, 100 మొదలగు టోల్ ఫ్రీ నంబర్లు ద్వారా వెంటనే సంప్రదిస్తే తక్షణ చర్యలు తీసుకొనబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాదాపు 250 మంది విద్యార్థులు సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు శ్రీనివాస సింగ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం వారి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ విడుదల.



బేతంచెర్ల డిసెంబర్ 28 పల్లె వెలుగు దివంగత టిడిపి నేత పోలూరు అయ్యపు రెడ్డి %ఌ% సన్స్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడుబేతంచెర్ల పట్టణంలోని పోలూరు రాఘవ రెడ్డి, శ్రీనివాసరెడ్డి స్వగృహ ప్రాంగణంనందు, డోన్ నియోజక వర్గ కమ్మ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ 2025 నూతన క్యాలెండర్ ఓపెనింగ్ కార్యక్రమంలో కమ్మ సంఘం నాయకులు మురళీ మోహన్, ప్రకాష్ చౌదరి, ఉన్నం శ్రీనివాసులు,మురళి,ఉన్నం రవి,డి.సుబ్బారావు ఆంజనేయులు,డి.వెంకటేశ్వర్లు, పోలూరుకిషోర్,వెంకటేశ్వర రెడ్డి, రఘు,మద్దిలేటీ మరియు కమ్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి నాడు శనీశ్వర స్వామి తైలాభిషేకం





### ఆధ్యాత్మికతతోనేశాశ్వత ఆనందం

కర్నూలు బ్యూరో. డిసెంబర్ 28 . పల్లె వెలుగు ఆధ్యాత్మికతతోనే శాశ్వతమైన ఆనందాన్ని పొందగలము శని త్రయోదశి కార్యక్రమం పురస్కరించుకొని కర్నూలు నగరం, సంకలాగే లోని శ్రీ శనేశ్వర స్వామి దేవాలయంలో శని త్రయోదశి కార్యక్రమం పురస్కరించుకుని ఉ. 6.00 గం నుంచి భక్తులు తన స్వహస్తాలతో స్వామివారికి తైలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో దేవస్థానం పూజారి శ్రీ రంగ స్వామి గారు భక్తులచే అభిషేకము మరియు పూజా కార్యక్రమాలు చేయించారు .అనంతరం వచ్చిన భక్తాదులందరికి కూడా స్వామివారి తరపున అల్పాహారం ఏర్పాటు చేయడమైనది .ఈ కార్యక్రమానికి దేవస్థానం కమిటీ సభ్యులు రమణ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఇల్లూరు రమణ సింహాద్రి రమేష్ జగదీష్ మహబలేశ్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం





## -బనగానపల్లెలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా మెగా ర్యాలీ

**బనగానపల్లె . డిసెంబర్ 28 . పల్లె వెలుగు**):ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయలేమని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకురావాలంటే, వారి సహకారం అవసరమని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి - ఇందిరమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా మెగా ర్యాలీని నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా.. 'నా బనగానపల్లె - నా ఆరోగ్యం' పేరుతో నిర్వహించిన మెగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తదితరులు పాల్గొన్నారు. ఈ మెగా ర్యాలీకి వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు, విద్యార్థులు, యువకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు ప్లాస్టిక్ వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీని హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యతిరేకంగా ఏ కే అనిల్ టీమ్ వాళ్లు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు చేసిన నృత్యం అందరినీ అలరించింది.. వారిని ప్రోత్సహిస్తూ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రూ. 10 వేలు వారికి బహుమతిగా అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నా సతీమణి ఇందిరమ్మ ప్లాస్టిక్ రహిత కార్యక్రమం ప్రారంభించిన తొలినాళ్లలో ఎంత వరకు దీన్ని తీసుకెళ్లగమనే ఆలోచనలు ఉన్నప్పటికీ, ఆమె ఎంతో పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రతి మహిళకు ఇది ఎంతో స్ఫూర్తి ప్రదాయకమన్నారు. ఏదైనా కార్యక్రమం ప్రారంభించడం విజయవంతం చేయడం అంతా సులభం కాదని... మనకు ఎన్నైనా కోరికలు ఉండొచ్చు, కానీ ప్రజల సహకారం లేనిదే ఏ కార్యక్రమాన్ని కూడా ఏ ఒక్కరు, లేదంటే ఏ ప్రభుత్వం విజయవంతం చేయలేదన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే నా బనగానపల్లె - నా ఆరోగ్యం విజయవంతమవుతోందన్నారు.. నేడు బనగానపల్లె ప్రజల్లో వచ్చిన మార్పు నాకు ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. గతంలో మండీ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం పెట్టినప్పుడు వాళ్లు ఎంతో గొప్పగా సహకరిస్తామని మాట ఇవ్వడంతో దీనికి తొలి అడుగు పడిందన్నారు.. గత రెండున్నర నెలలుగా బీసీ ఇందిరమ్మ, శ్రీనయ్య అందరూ కలిసి ఈ ఉద్యమాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లారని మంత్రి తెలిపారు. అలాగే స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి సహకరించమని కోరినప్పుడు, వారంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు, వారి తల్లిదండ్రుల్లో కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఏ కార్యక్రమైన విజయం సాధించాలంటే, మహిళల సహకారం అవసరమని మంత్రి అన్నారు. నేడు మహిళలంతా కలిసికట్టుగా ఈ ఉద్యమాన్ని మీ ఇంటి నుంచే మొదలు పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బనగానపల్లెలో పర్యటించినప్పుడు, ఎక్కడికెళ్లినా, మురికికాల్వలు ప్లాస్టిక్ తో నిండిపోయి, రోడ్లపైకి చెత్త వచ్చే పరిస్థితి ఉందన్నారు.. ఇది ఎన్నిసార్లు తొలగించినా మళ్లీ, మళ్లీ వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. నేడు మన ఇంటిని మాదిరిగా, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే తపనతో పాటు మనకు సామాజిక బాధ్యత ఉండాలన్నారు. నేడు స్వచ్ఛ్ భారత్ పేరుతో ప్రధాని నరేంద్రమోదీ, స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పర్యావరణం కాపాడుకోవడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్లాస్టిక్ క్యాన్సర్ కారణభూతంగా మారిందని, గతంలో మనం ఎక్కడో ఒక చోట క్యాన్సర్ అనే మాట వినేవాళ్లం.... కానీ నేడు చాలా మంది మనకు తెలిసిన వాళ్లే క్యాన్సర్ బారిన పడిన సందరాలే అనేకం చూస్తున్నామన్నారు. క్యాన్సర్ కు మూలమైన వ్రేళ్ళ ప్లాస్టిక్ ను నిర్మూలించడం ద్వారా మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.లి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, ఆస్పత్రులు, కాల్వలు, అపరిశుభ్రంగా ఉంటే ప్రజలు ప్రభుత్వాలు, నాయకులు, అధికారుల వద్దకు వెళతారన్నారు. కానీ ఈ సమాజం మనది... మనమే ఎందుకు మన పరిసరాలను శుభ్రం చేసుకోకూడదనే ఆలోచన రావడం లేదు.. ఇది నా గ్రామం, నాది అనే మన ఆలోచనలో మార్పు రావడం ద్వారానే ప్లాస్టిక్ వంటి వాటిని ఈ సమాజం నుంచి తరిమిగొట్టగలమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బీసీ ఇందిరమ్మ చొరవ తీసుకుని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషకరం.. ప్లాస్టిక్ నివారణ, పారిశుద్ధ్య నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టడం చెప్పినంతా సులువు ఎంతమాత్రం కాదన్నారు. ఇది ప్రాక్టీకల్ గా చాలా కష్టంతో కూడుకున్నది.. సమాజంలో అందరినీ కలుపుకుని పోవాలి, అదే సమయంలో దీన్ని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. అయితే ప్రతి ఒక్కరినీ ప్రేరేపించి, వారిలో ప్లాస్టిక్ పై అవగాహన కల్పించి వారిని చైతన్యపరచాలన్నా ఇందిరమ్మ గారి ఆలోచన చాలా గొప్పదన్నారు. ప్లాస్టిక్ వంటి వస్తువులను వాడి పారేసిన తర్వాత, వాటిని కాలిస్తే, ఆ పొగను పీల్చడం ద్వారా లంగ్ క్యాన్సర్ వంటివి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే నాశనం చేసుకుంటున్నామని చిన్నారులు ప్రదర్శించిన స్కిట్ లు ఎంతో సందేశాన్ని ఇస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ ను నివారించడంతో పాటు, పచ్చదనం పెంచాలన్న గొప్ప మెసేజ్ ఇవ్వడం గొప్ప నిర?యం అన్నారు. బీసీ ఇందిరమ్మగారు ఒక్కరిగా ప్రారంభించిన ఉద్యమం నేడు ఇంతమందిని ప్రేరేపించింది.. మనం ఈరోజు చేస్తున్న ఈ కార్యక్రమం మన మంచి భవిష్యత్తుకు పునాది అన్నారు. మనం అంతా కలిసి పనిచేస్తే, ఈ ప్లాస్టిక్ ను తరిమివేయడం ఏమాంత పెద్ద విషయం కాదని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ బనగానపల్లె పట్టణం కోసం మంచి సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనక్కి తిరిగి చూడకుండా ముందుకు సాగాలన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలి, మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని చూస్తూ కూర్చొకుండా నేడు బీసీ ఇందిరమ్మగారు వేసి ఒక అడుగు ముందుకు వేయడం ద్వారా నేడు బనగానపల్లెలో ఈ మార్పు కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో వేరే ప్రాంతం నుంచి వచ్చిన వాళ్లు ప్లాస్టిక్ ను తీసుకొస్తే మేము తీసుకోమంటూ ఖచ్చితంగా చెప్పే విధంగా మనలో మార్పు రావాలన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి %--% ఇందిరమ్మలు దంపతులు ఈ నిర?యం తీసుకోవడం చాలా అభినందనీయమన్నారు.. ఇది నిర?యం తీసుకున్నంత ఈజీగా మాత్రం కాదు, అమలు చేయడంలో అనేక సమస్యలుంటాయన్నారు. ఇంతటి గొప్ప నిర?యం తీసుకున్న మంత్రిగారికి ప్రజలంతా సహకరించాలన్నారు. ఇది మన భవిష్యత్తు కోసం.. మనం తీసుకున్న నిర?యమన్నారు. మన బనగానపల్లె స్ఫూర్తిగా ప్రారంభమైన ఈ ఉద్యమం భవిష్యత్తులో నంద్యాల జిల్లా... ఆంధ్రప్రదేశ్ మొత్తంగా ఆదర్శంగా తీసుకునే వరకు దీనిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

లిఈ సందరరేగా బీ సీ ఇందిరమ్మ మాట్లాడుతూ... నా బనగానపల్లె నా ఆరోగ్యమే లక్ష్యంగా ప్లాస్టిక్ పై అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాల ద్వారా నేడు చాలా మంది విద్యార్థుల్లో సైతం మార్పు కనిపిస్తోందన్నారు. నేడు ఏ స్కూల్ కు వెళ్లినా విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. విద్యార్థులు.. తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగించడం వల్ల వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పిస్తున్న విషయాలు విన్నప్పుడు నిజంగా ఈ కార్యక్రమం విజయవంతంమైందని భావించానన్నారు. నేడు ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను తిని, ఆవులు, గెదేలు వంటి జంతువులు సైతం చనిపోయే పరిస్థితి నెలకొందన్నారు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడే ప్రమాదం కూడా లేకపోలేదున్నారు... గతంలో అతి స్వల్పంగా ఉన్న క్యాన్సర్ ఆస్పత్రులు, నేడు ఇంత పెద్ద ఎత్తున పెరుగుతున్నాయంటే, క్యాన్సర్ బాధితుల సంఖ్య క్రమేపీ భారీగా పెరుగుతుందని అర్థం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి, క్లాత్ కవర్లు, బ్యాగులు వంటివి వినియోగించాలని ఆమె సూచించారు. ప్రతి నెలా ఒక్కో ఇంట్లో 1 కేజీ ప్లాస్టిక్ వస్తుందని, ఒక్క మన బనగానపల్లెలోనే 12 వేల నుంచి 17 వేల ఇళ్లులు ఉన్నాయని.. అంటే ప్రతి నెల 5 టన్నుల ప్లాస్టిక్ మన బనగానపల్లెలో వస్తోందన్నారు.. వ్యాపారస్తులు కూడా సాధ్యమైనంత మేర ప్లాస్టిక్ ను వాడకుండా ఉండాలన్నారు.. సంక్రాంతి నుంచి బనగానపల్లెలో ప్లాస్టిక్ కనిపించకూడదనే నియమంతో మనమంతా కలిసికట్టుగా పనిచేయలన్నారు.. నేడు వ్యాపారస్తులు, షాపులు యాజమాన్యాలు సహకరిస్తున్నారన్నారు. తాజాగా బనగానపల్లెలో సహజసిద్ధంగా మొక్కజొన్న పిప్పితో తయారు చేసిన కవర్లు కూడా అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సహకరించాలన్నారు.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, కాల్వలు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల మేరకు ... బనగానపల్లె పట్టణాన్ని క్లీన్ చేయడానికి చుట్టు ప్రక్కల నుంచి సిబ్బందిని తీసుకువచ్చి పారిశుధ్యంగా మార్చడానికి 2 %--% 3 నెలల సమయం పట్టిందని ఆమె తెలిపారు. అయినప్పటికీ తిరిగి మళ్లీ అదే విధంగా తీసుకొచ్చి కాల్వల్లో చెత్తను వేస్తే, అవి పేరుకుపోయే పరిస్థితి వస్తోందన్నారు.. కాబట్టి మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుంటేనే, బనగానపల్లె పరిశుభ్రంగా మారుతుందన్నారు.

## ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్

**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 28 . పల్లె వెలుగు**):గాజులపల్లె గ్రామం చెంచుకాలనీలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయులు అనధికారికంగా మూసివేయడమే కాకుండా మరోచోట విధులు నిర్వహిస్తున్న ఆ ఉపాధ్యాయుడు ను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల జిపిఎస్ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ



శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని చెంచుకాలనీలో ప్రాథమిక పాఠశాల ఉంది అయితే ఈ పాఠశాలలో ఉండాల్సిన విద్యార్థులు లేకపోవడం, ఉపాధ్యాయుడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తుండటాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తించారు. ఉపాధ్యాయుడు సుమంత్ బాధ్యతలు అప్పగించిన చోట కాకుండా మరోచోట విధులు నిర్వర్తిస్తూ పాఠశాల మూసివేతకు కారణమయ్యారని అన్నారు. పిల్లల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విధులు నిర్వహించడం సిగ్గుచేటునారు. ఇప్పటికే ఐటిడిఎపిఓ ఆ పాఠశాలను తనిఖీ చేశారని వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పాఠశాలను తెరచి పిల్లలు చదువుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుడు సుమంత్ పై చర్యలు తీసుకోనీ విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## దేవుని మాన్యం భూములకు సంబంధించిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలి

### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె. డిసెంబర్ 28 . పల్లె వెలుగు** :బనగానపల్లె లింగంబోడు గ్రామంలో దేవుని మాన్యం భూములకు సంబంధించిన సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు మండలం, లింగంబోడు గ్రామానికి చెందిన పలువురు మంత్రిని కలిసి తమ సమస్యను విన్నవించుకోవడం జరిగింది. లింగంబోడు గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయ భూముల రికార్డులను స్థానిక నాయకులు తారుమారు చేసి తమ పేరు మీద రాయించుకున్నారని గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.. లింగంబోడు గ్రామంలోని సర్వే నెంబర్ 50 లోని 7 ఎకరాల 34 సెంట్ల భూమిని సబ్ డివిజన్ చేసి ముగ్గురు పేర్ల మీద ఆన్ లైన్ లో నమోదు చేయించుకున్నారని వారు ఫిర్యాదు చేశారు.. గ్రామస్తులు అంతా కలిసి మూకుమ్మడిగా వచ్చి ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి బీసి జనార్దన్ రెడ్డిని కోరడం జరిగింది. దేవుడు మాన్యం భూములు దేవుడికే చెందాలని గ్రామస్తులు చెప్పడంతో.. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడిన మంత్రి.. వారంలోపు సమస్యను పరిష్కరించి, ఆలయ భూములను దేవుడికి చెందేలా నిర?యం తీసుకోవాలని సూచించడం జరిగింది.



## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభం

### -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె. డిసెంబర్ 28 . పల్లె వెలుగు** బనగానపల్లెలో సొంత నిధులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద బీసీజేఆర్ ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ మంత్రి చేతులు మీదుగా ప్రారంభించారు. బనగానపల్లె, అవుకుమెట్ట దగ్గర ప్రజల తాగునీటి సౌకర్యార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.






# నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీలపై నువ్వే ధర్నాలకు పిలుపివ్వడమేంటి జగన్?



**-వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు...సొంత పార్టీలోనూ స్పందన లేదు**

**-ఉనికి కోసమే ఆందోళన పేరుతో వైసీపీ డ్రామాలాడుతోంది**

**-మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల బ్యూరో. డిసెంబర్ 28 . పల్లె వెలుగు**):నంద్యాల :- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచనేలేదని, జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది .. వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019 వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలని... కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీన్ని ద ృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, క ృష?పట్నం జెన్కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి చేసిన పెద్ద పొరపాటు పీపీఏలను రద్దు చేయడమని, పీపీఏల రద్దు కారణంగా 8 వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్ రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటు కు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడూ చేయలేదని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్



చార్జీలపై జగన్ మోహన్ రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని . విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మానించారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కార్యకర్తలే తిరగబడే పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ.1.29 లక్షల కోట్లు మేర అప్పులు చేశారని విమర్శించారు. ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో ఒక్క రూపాయి కూడా భారం వేయబోమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను చంద్రబాబు సరిదిద్దుతున్నారన్నారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపునకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు.

**సిరివెళ్ల ఎస్ఐ పిరయ్య యాదవ్**



**పల్లె వెలుగు సిరివెళ్ల.** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని సిరివెళ్ల ఎస్ఐ పీరయ్య యాదవ్ పేర్కొన్నారు. చట్టనికి వ్యతిరేకంగా నిర్వహించినట్లయితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో పై దాడి హేమనీయం

**ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి**




**కర్నూలు పల్లె వెలుగు** ..అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవో పై దాడి హేమనీయం అని కల్లూరుఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి అన్నారు. అనంతరం

శనివారం కల్లూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు అన్నమయ్య జిల్లా గాలివీడు మండల

ఎంపీడీవో పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంపీడీవో జి ఎన్ ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల సిబ్బంది మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బందిలతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల దాడులు చేయడం మంచిది కాదని దాడి చేసిన వారిని తీవ్రంగా ఖండించాలని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం




**పాములపాడు, డిసెంబర్28 పల్లె వెలుగు**

రెవెన్యూ సదస్సులోనే భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ పటాన్ బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని భానుముక్కల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందరరేగా డిప్యూటీ తాసిల్దార్ పట్టణ బాబు మాట్లాడుతూ శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని తెలిపారు. గ్రామ రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలో భూ సమస్యలు ఏవైనా ఉన్నచో తమ ద ృష్టికి తీసుకురావాలని కోరారు. రెవెన్యూ శాఖలో స్వీకరించిన అర్జీలను నిరి?త సమయంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి రైతులు వచ్చి అర్జీలు సమర్పించుకోవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఖాజాబీ, వీఆర్వో పురంధరుడు, టిడిపి మండల నాయకుడు బండ్లమూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు

**-ఎంపీడీవో సమయమైనా రారు , సమయం కాకముందే వెళ్తారు.**

**పాములపాడు , డిసెంబర్ 28 పల్లె వెలుగు:**

ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించి కీలక నిర?యం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలన పాటించాల్సిందేనని ప్రభుత్వం చెబుతోంది.. అటెండెన్స్ తప్పనిసరి వేయాలని, సచివాలయ ఉద్యోగుల దగ్గర ఉండే అటెండన్స్ యాప్‌లో ఉదయం డ్యూటీకి వచ్చినపుడు ఒకసారి.. సాయంత్రం ముగించుకొని వెళ్తున్నపుడు తప్పనిసరిగా అటెండన్స్ నమోదు చేయాలని సూచిస్తున్నారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలో ప్రజల వద్దకు పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఆచరణలో అభాసుపాలవుతోంది. ప్రభుత్వ నిబంధన మేరకు సచివాలయ సిబ్బంది ఉదయం 10:30 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకూ విధులు నిర్వహించాలి. శనివారం ఉదయం 10.30 గంటల నుండి పరిశీలించగా ఒక్కో సచివాలయంలో సుమారు పదిమంది ఉండవలసి ఉన్నప్పటికీ అగ్రికల్చర్ అసిస్టెంట్, సర్వేర్ , డిజిటల్ అసిస్టెంట్ , హెల్త్ డిపార్ట్మెంట్ లో సిహెచ్ఓ , ఏఎన్ఎం తప్ప మిగతా ఉద్యోగులు సచివాలయంలో కనిపించడం లేదు. మిగతా ఉద్యోగులు ఎందుకు రాలేదని హాజరైన ఉద్యోగులని విలేకరులు అడిగితే ఒకే రోజు ఐదు మంది సెలవులో ఉన్నట్టు , మిగతా వారు ఇంకా రాలేదని సమాధానాలు చెప్పారు. సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్ కూడా సక్రమంగా నిర్వహించడం లేదు. దీంతో మిగతా ఉద్యోగులు ఎక్కడకైనా వెళ్లారా ? ఉద్యోగానికి రాలేదా ? అన్న విషయంలో స్పష్టత లేదు. విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికార పార్టీకి చెందిన నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కరువు ప్రజలు దూర ప్రాంతాలు వద్ద ఉన్న నెట్ సెంటర్ల వద్దకు వెళ్లి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సచివాలయాల్లో అన్ని సేవలూ ప్రభుత్వం అందిస్తుంది. కానీ ఈ విషయాలను సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించడం లేదు. దీంతో ఎక్కువమంది దూర ప్రాంతానికి వెళ్లి నెట్ సెంటర్‌ను ఆశ్రయించి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ప్రైవేటు నెట్ సెంటర్లు దోచుకుంటున్నాయి. ఉదయం సమయమైన రారు



సమయం కాకముందే వెళ్తారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మండలంలో కొంతమంది సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందించాల్సిన విధులను వారి సొంత విధులకు ఉపయోగించుకుంటున్నారు. ఫంక్షన్లకు , శు భకార్యాలకు , టీ స్టాల్ , హొటల్స్ లో ఇతర వారి సొంత పనుల మీద పెళ్లి తిరిగి మరల సాయంత్రం బయోమెట్రిక్ సమయానికి సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల ప్రజలకు అందించవలసిన సేవలు శూన్యం చేస్తున్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదే కానీ తప్పు చేసిన ఉద్యోగులకు అండగా ఉంటూ వారి తప్పులను అరికట్టడంలో విఫలమవుతున్నారు. అలాగే గ్రామంలో సచివాలయాలలో ప్రజలకు సరఫరా చేయాల్సిన డస్ట్‌బిన్లు మూలనపడి ఉన్నాయి. కావున ఉన్నతాధికారులు సచివాలయం ఉద్యోగులు ప్రజలకు అందించాల్సిన సేవలు పూర్తిగా అందించాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మండల అభివ ృద్ధి అధికారి చంద్రశేఖర్ :**



ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకు పాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ పరిపూర?ంగా ముందుకు తీసుకెళు తున్నాము. ప్రభుత్వ నిబంధన మేరకు సచివాలయ సిబ్బంది సచివాలయాల ఉద్యోగులు సమయపాలన పాటించాలి. శుక్రవారం ఇస్కాల గ్రామంలో విధి నిర్వహణలో ఆలస్యం వహించిన ఉద్యోగులకు మెమోలు జారీ చేస్తున్నాం. ఉద్యోగ నిమిత్తంలో ఆలస్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం , ప్రజలు అందించాల్సిన సేవలు పూర్తిస్థాయిలో అందించే విధంగా క ృషి చేస్తాం, అలాగే మండలంలోని ప్రతి సచివాలయాన్ని తనిఖీలు నిర్వహిస్తాం.

# మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకము కలిసిన కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్



**"నంద్యాల జిల్లా బ్యూరో :-డిసెంబర్ 29 పల్లె వెలుగు** నూతనంగా ఎన్నికైన కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగ రెడ్డి శనివారం నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో చాబోలు ఇలియాస్ , తులసీశ్వర్ రెడ్డి , ఒంటెలగల భాస్కర్ రెడ్డి , కొట్టాల శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ పర్యటనలో భద్రతా లోపం.. హోం మంత్రి అనిత సీరియస్

భద్రతా లోపంపై సమగ్ర విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

మరోవైపు ఐపీఎస్ యూనిఫాంలో వచ్చిన సూర్యప్రకాశ్ ను విజయనగరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 20న పార్వతీపురం మన్యంలో పవన్ పర్యటించారు. అయితే, నకిలీ ఐపీఎస్ వ్యవహారాన్ని అధికారులు ఆలస్యంగా గుర్తించారు.

# శ్రీ పూర్ణప్రజ్ఞా విద్యాపీఠానికి హెచ్.హెచ్. శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ.

హెచ్. హెచ్.శ్రీ స్వామిజీ పర్యటనకు వచ్చిన హెచ్. హెచ్.శ్రీ విశ్వపరసన్న తీర్థ స్వామీజీ స్వాగతం పలికారు.

శ్రీ విశ్వేశ తీర్థ స్వామి వారి పంచమ మహాసమారాధన ఉత్సవాల శుభ సందరరేగా (01.01.2025 నుండి 2020.01.20 వరకు ముఖ్యమైన క్షణం) శ్రీ పూర?ప్రజ్ఞా విద్యాపీఠంలోని సుధా విద్యార్థుల కోసం శ్రీ మాన్యయసుధ పరీక్ష (26.12.2024 నుండి 31.12.2024 వరకు) నిర్వహించారు.

ఆధ్యాత్మిక మరియు

పండితుల వేడుక.

ఈ సందరరేగా పండితకేసరి, మహా మహోపాధ్యాయ శ్రీ రాజా ఎస్ గిరియాచార్యులు పాల్గొన్నారు.



### చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే

# ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారు జాగ్రత్త జగన్ !

### రాష్ట్ర టిడిపి ప్రధానకార్యదర్శి సోమిశెట్టి

**కర్నూలు పల్లె వెలుగు** గడిచిన 5 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన జగన్మోహన్రెడ్డి వారి అనుయాయులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమనీ, అయితే ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగించి, అడ్డుకోవాలని వై.సి.పి. శ్రేణులను ఉసిగొలుపుతున్న వై. యస్. జగన్ మోహన్రెడ్డిపై ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారు జాగ్రత్త అంటూ తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ రోజు పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసినన్ని రోజులు ప్రజల సొమ్ము దోచేసుకొన్నది. చాలదన్నట్లుగా తిరిగి మనమే అధికారంలోకి వస్తామని అధికారులకు, వై.సి.పి. వారికి జగన్ చెప్పడం కేవలం ఉత్యర ప్రగల్భాలు, వారి పార్టీ నాయకులను బయటపార్టీలలోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం మాత్రమేనని దాన్ని కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమయ్యారంటూ, నమ్మించేందుకు తప్పుడు మాటలు వల్లిస్తున్నారని, వారి మాటలను వై.సి.పి. వారు నమ్ముతారేమో కానీ రాష్ట్ర ప్రజలు మాత్రం నమ్మెస్థితిలో లేరన్న విషయాన్ని జగన్ గుర్తుంచుకుంటే మంచిదని అన్నారు.




అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యం, ఇసుక, లిక్కర్, గంజాయి వంటి మాఫీయాలేకాక పేద ప్రజల నోటికాటి కూడును కూడా జగన్ మాఫియా కాజేసిందనీ చెప్పడానికి నేడు బయటపడుతున్న బియ్యం స్కాములే నిదర్శనమన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం వారికి అందిస్తున్న బియ్యాన్ని వై.సి.పి. మంత్రులు, యం.యల్.ఎ.లు, యం.పి.లు ఎలా గోడౌన్లలో నిలువ ఉంచి ఎలా అక్రమంగా తరలించారో ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయనీ, పత్రికలలోను, ప్రచార మాధ్యమాలు, కథలు కథలుగా వెలువడుతుంటే దీనికి జగన్ ఎందుకు సమాదానం చెప్పడం లేదని, దీని వెనుక జగన్ హస్తమున్నందుకే వారు నోరు విప్పడం లేదనీ ఆరోపించారు.జగద్ తాను 5 సంవత్సరాలు అధికారంలో ఉండి 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన విషయాన్ని విస్మరించి, నేడు చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచారని జగన్ రోడ్లపైకెక్కి వారి పార్టీ వారితో నాటకాలాడిస్తున్నారనీ, విద్యుత్ పాలసీలో నీ హయాంలో చేసిన పాపాలను కూడా బయటపెట్టాలనీ సవాల్ చేస్తున్నా. జన్కో సంస్థను పక్కన పెట్టి నీ అనుచరులతో ఎక్కువ రేట్లకు విద్యుత్ కొనగోలు చేయించి," అభారాన్ని ప్రజలపై వేసిన నీవు ఈ రోజు నీతులు చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఒక పక్క చంద్రబాబునాయుడు అమరావతి, పోలవరం నిర్వాణం: వేగవంతం చేస్తున్నారు. రైతాంగానికి ఆదాయం వచ్చెలా చర్యలు తీసుకుంటున్నారు. పరిశ్రమలను రాబడుతున్నారు. రాష్ట్రాన్ని ముంచేసిన నీకు అవి కటనపడుట లేదా అని ప్రశ్నించారు. విలాగా చంద్రబాబు నాయుడు అక్రమంగా ప్రజల సొమ్ము ఖాజేసే వారు కాదనీ, మీ లాగా మీ పార్టి కొరకు పేద ప్రజల నోటికాటి బియ్యాన్ని ఖాజేసే తత్వం లేదని మీరు గానీ, మీ పార్టీ వారు కానీ చంద్రబాబునాయుడు చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు. కలిగించి, ప్రజలను రెచ్చగొట్టాలనీ చూస్తే ప్రజలే మీకు తగిన బుద్ధి చెపుతారని అన్నారు.

### ఆకస్మిక తనిఖీ



**శ్రీశైలం డిసెంబర్ 28 పల్లె వెలుగు** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు (28.12.2024) మధ్యాహ్నం అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందరరేగా అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి అన్నప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులందరు కూడా అన్నప్రసాదవితరణపై పూర్తి సంత ృప్తి వ్యక్తం చేశారు.

తరువాత కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయా వంటకాలలో కూరగాయలను విరివిగా వాడాలని సూచించారు.

ముఖ్యంగా అన్నప్రసాదవితరణలో వండిన ప్రతీవంటకం కూడా ప్రతీ భక్తుడికి అందేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు.

అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు.

అదేవిధంగా అన్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు.

అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకుసూచించారు.



## పోలీసు ఉద్యోగాల నియామకం విషయంలో దళారుల మాటలు నమ్మి మోసపోకండి



**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**ఏ ప్రభుత్వ ఉద్యోగమైనా... రిక్రూట్మెంట్లు అయినా పారదర్శకంగా నిర్వహిస్తారని గుర్తించాలి**

**మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండండి.**

**నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు .**

**డిసెంబర్ 30 నుండి ఫిబ్రవరి 1 వ తేది వరకు పోలీసు కానిస్టేబుల్ ఈవెంట్స్.**

**కర్నూలు పల్లె వెలుగు** మోసగాళ్లు, దళారుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాల బారిన పడవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు కానిస్టేబుల్ అభ్యర్థులకు శనివారం తెలిపారు.

ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

దళారులు/ మోసగాళ్లు ఎవరినైనా సంప్రదిస్తే డయల్ - 100 కు గాని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

ఫిర్యాదు చేసిన లేదా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. అభ్యర్థులు వారికి కేటాయించిన నిరీ?త సమయాలలో మాత్రమే ఉదయం 5 గంటల నుండి 10 గంటల లోపు కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ లోకి చేరుకోవాలన్నారు.

దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే కానిస్టేబుల్ అభ్యర్థులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలు అటెస్ట్ చేసినవి తీసుకురావాలన్నారు.

రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జారీచేయబడ్డ కుల ధ్రువీకరణ పత్రం, క్రీమి లేయర్ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలన్నారు.

ఇప్పటికే అభ్యర్థులకు హాజరకావాల్సిన తేదీ, సమయం కు సంబంధించి హాల్ టికెట్ లను ఆన్ లైన్ లో ఉంచడం జరిగిందన్నారు.

కేటాయించిన తేదీ, సమయానికి అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.నాలుగో తరగతి నుండి పదో తరగతి వరకూ స్టడీ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.ఒకవేళ అభ్యర్థులు ప్రైవేట్ గా చదివి ఉంటే నోటిఫికేషన్ తర్వాత జారీ చేయబడ్డ రెసిడెన్స్ సర్టిఫికెట్ ను తీసుకురావాలన్నారు.

కర్నూలు ఉమ్మడి జిల్లాలో మొత్తం 10,143 మంది అభ్యర్థులు హాజరవుతున్నారన్నారు.

ప్రతి రోజు 600 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున చేసినట్లు జిలా ఎస్పీ తెలిపారు.

దేహ దారుఢ్య పరీక్షలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు, పరీక్షలు నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని, వారు దేహదారుఢ్య పరీక్షలు ముగించుకుని మైదానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్థమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయడమైనదన్నారు.

**దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు సూచనలు :-**

దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులు తమతో పాటుగా ఈ క్రింది తెలిపిన ఒరిజినల్ సర్టిఫికేట్ లతో పాటు ఒక సెట్ అటెస్టడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా సమర్పించవసినదిగా తెలియచేయడమైనది.

? ఒరిజినల్ సర్టిఫికట్ లు సమర్పించని యెడల వారి యొక్క అభ్యర్థిత్వం తిరస్కరించబడును మరియు వారికి సమయము ఇవ్వబడదు.

1) అభ్యర్థుల %హాజ% మరియు ఇంటెర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్.

2) డిగ్రీ మార్క్స్ లిస్ట్, ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సెర్టిఫికేట్.

3) ఇటీవల తీసుకున్న కుల ద ృవీకరణ పత్రము. కమ్యునిటీ సర్టిఫికేట్(6 నెలలలోపు తీసుకుని ఉండాలి).

4) బిసి అభ్యర్థులు క్రిమి లేయర్ సెర్టిఫికేట్లను తప్పకుండ తీసుకుని రావాలి(నోటిఫికేషన్ విడుదల తేదీ తరువాత మాత్రమే తీసుకోవాలి).

5) 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్స్.

6) ఒరిజినల్ %చీజజ%, ఆర్మీ , నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ సెర్టిఫికేట్ లు ఏ,బి,సి సర్టిఫికేట్స్. సర్వీస్ సర్టిఫికేట్లు.

7) ఒరిజినల్ ట్రైబ్ సర్టిఫికేట్లు/ ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్.

8) తీవ్రవాదులు/సంఘ విద్రోహుల దాడిలో చనిపోయిన పోలీస్ సిబ్బంది పిల్లలకు సంబంధించిన సర్టిఫికేట్.

9) చిల్డ్రన్ ఆఫ్ పోలీస్ పర్సనల్ సర్టిఫికేట్ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ర్యాంక్ లోపు అధికారుల పిల్లలకు మాత్రమే).

10) ఎక్స్ సర్విస్ మెన్ సర్టిఫికేట్(సర్విస్ బుక్ తో పాటు), మెరిటోరియస్ స్పోర్ట్స్ సర్టిఫికేట్.

11) కాల్ లెటర్ లో తెలిపిన స్కోరు కార్డ్ (ఒరిజినల్ రిజల్ట్).

12) స్టేజ్-1 అప్లికేషన్ మరియు స్టేజ్-%××% అప్లికేషన్ లను తప్పనిసరిగా తీసుకొని రావాలి.ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, డబ్బులు ఇవ్వమని ప్రచారం చేసే వారి యొక్క సమాచారాన్ని డయల్ 100 కు గాని / డయల్ 112 గాని లేదా స్థానిక పోలీసు వారికి లేదా కర్నూలు జిల్లా పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722 లేదా 9121101100 కు తెలియ జేయస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అధికారులపై దాడి హేయమైన చర్య ఎంపీడీవో దాడి పై నిరసన వ్యక్తం చేసిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది.




**పాములపాడు, డిసెంబర్ 28 పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో మండల అభివ ృద్ధి కార్యాలయం ఎదుట ఎంపీడీవో చంద్రశేఖర్ కార్యాలయం సిబ్బందితో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడిని ఖండించారు. దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు ,గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు, వైకాపా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్రెడ్డి 20 మంది అనుచరులతో కలిసి శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయానికివెళ్ళారు. ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారు. మాకే ఎదురు చెబుతావా? అంటూ జవహర్ బాబుపై సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారు. కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారు. తీవ్రంగా గాయపడిన ఎంపీడీవో జవహర్ బాబును పోలీసులు రాయచోటి ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సుదర్శన్రెడ్డిని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారు. దాడిలో పాల్గొన్న అతని అనుచరుల కోసం గాలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల అభివ ృద్ధి అధికారి , కార్యాలయ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు.

## రెవెన్యూ సదస్సులో 8 వినతులు

**కొత్తపల్లి: డిసెంబర్ 28 పల్లె వెలుగు** మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 8 వినతుల వచ్చినట్లు తహసీల్దార్ ఉమారాణి సూచించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులకు చెందిన భూములలో ఎటువంటి సమస్య ఉన్నా రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం



చేస్తామన్నారు. అందులో భాగంగా కొక్కెరంచ గ్రామంలో 5 భూమికొలతలు, 3 మ్యూటేషన్ సమస్యలు తీర్చాలని రైతులు వినతులు చేసుకొన్నారన్నారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచు విష?వర్ధన్ రెడ్డి.రైతులు పాల్గొన్నారు.



## నేను ఈ వ్యక్తికి ఫ్యాన్ అయ్యాను: నారా లోకేశ్

ఏపీ ముఖ్యమంత్రిని ఇమిటేట్ చేసిన ఒక వ్యక్తి వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియో ఏపీ మంత్రి నారా లోకేశ్ వరకు చేరింది. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతా ద్వారా షేర్ చేసిన లోకేశ్... తాను ఈ వ్యక్తికి ఫ్యాన్ అయ్యానని చెప్పారు. చంద్రబాబు మాదిరి కనిపించడానికి, మాట్లాడేందుకు ఎంత కష్టపడ్డాడో చూడండని అన్నారు.

ఇటీవల ఒక పెళ్లి వేడుకకు ఒక మిమిక్రీ ఆర్టిస్టు అచ్చం చంద్రబాబు వేషధారణలో వచ్చారు. వేదికపైకి వచ్చి అందరికీ విక్టరీ సింబల్ చూపించారు. చంద్రబాబు మాదిరే మాట్లాడుతూ అక్కడున్న అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు.

# రైతన్న బలవన్మరణం





**కొత్తపల్లి : డిసెంబర్ 28 పల్లె వెలుగు** అప్పుల హుబీ నుంచి బయట పడలేక, దానికి తోడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఓ రైతన్న పురుగుల మందు సేవించి బలవన్మరణానికి పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎం.లింగాపురం గ్రామానికి చెందిన చిమ్మె నడిపి మారెన్న (68) తనకున్న 5 ఎకరాలు, తన అక్కపొలం 2 ఎకరాలు, వీటికి తోడు 15 ఎకరాల పొలం కౌలుకు తీసుకొని వివిధ రకాల పంటలను సాగుచేసుకుంటున్నాడు. వీటి సాగుకోసం గత నాలుగు సంవత్సరాల నుంచి సుమారు 10 లక్షల రూపాయాల వరకు అప్పులు చేశాడు. దీంతో పాటు కుటుంబ అవసరాలు, పిల్లల చదువులకు. ఇంటి నిర్మాణాని కూడా అప్పులు చేశాడు. వీటి అప్పులు తీర్చేందుకు 5 ఎకరాలలో 3. ఎకరాలను అమ్మి కొంతమేరకు అప్పులు కట్టాడు. మిగిలిన అప్పులు తీర్చేందుకు ఈ ఏడాదికూడా పొగాకు, మినుము, మొక్కజొన్న పంటలు సాగుచేసుకున్నాడు. అధిక వర్షాలకారణంగా ఈ ఏడాదికూడా నష్టాలే చవి చూడాల్సి వచ్చింది..

దీంతో అప్పులు ఏలా తీర్చాలో తెలియక మనోవేధనకు గురిఅయ్యాడు. దీంతో శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు హుటాహుటిన అతన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలి ప్రథమచికిత్స అందించారు. ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వైద్యులు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ కొలుకోలేక మరణించారు. ఏఎస్ఐ బాబా పక్రుద్దీన్ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వెల్లి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. మృతుని కుమారుడు అల్లెన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఉమారాణి, మండల వ్యవసాయాధికారి కె.మహేష్లు లింగాపురం గ్రామం చెరుకొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతికిగల కారణాలు స్థానికులను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అందేందుకు కృషి చేస్తామన్నారు

# స్వయం ఉపాధి పై విద్యార్థులకు అవగాహన



**దొర్నిపాడు డిసెంబర్ 28 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 9 ,10 వ తరగతి విద్యార్థులు పారిశ్రామికయాత్రలో భాగంగా శనివారం బుర్ర రెడ్డి పల్లెగ్రామంలో గల మగ్గం ద్వారా వస్త్రాలు నేసేవిధానంపై విద్యార్థిలకు అవగాహన కార్యక్రమాన్ని వెలోరే అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నారాయణఅవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు ఈ సందరరేగా నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు స్వయంఉపాధి పనులను నేర్చుకుని వారి కాళ్లపైనిలబడాలని ఆయన అన్నారు మగ్గం వర్క్ నేర్చుకొనుట వలన చీరలు తోపాటు హ్యాండ్లూమ్స్ ,పంచలు, వంటివి తయారు చేసుకునే విధానాన్ని తెలుసుకోవచ్చు అన్నారు అదేవిధంగా విడిభాగాలను సచివాలయంలో చూపించి వాటిని వాడే విధానాన్ని గురించి వివరించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది, చెన్నయ్య సరస్వతి, సునంద, ఒకేషనల్ ఇన్స్పెక్టర్ కంబగిరి రాముడు తదితరులు పాల్గొన్నారు

# బెల్లపు ఊటధ్వంసం.... కేసు నమోదు,



**ఆత్మకూరు డిసెంబర్ 28 పల్లె వెలుగు** నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి సారా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ తెలిపారు, శనివారం మండల పరిధిలోని నాగలూటి గూడెం అడవి ప్రాంతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు, ఈ సందరరేగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి తయారీకి సిద్ధంగా ఉన్న 2700 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు, కేసు నమోదు చేసి విచారణ చేపట్టమన్నారు, జీవనోపాధిగా సారా తయారీని ఎన్నుకో రాదని సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎన్నుకొని కుటుంబ గ్రామ భద్రతకు సహకరించాలని కోరారు , చట్టాన్ని ఉల్లంఘించి నాటు సారా తయారీ విక్రియం రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు, ప్రతి గ్రామంలో నాటు సారాను నిర్మాలించాలన్నదే తన ధ్యేయమని అందుకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఎక్సేంజ్ పోలీసులకు సహకరించాలన్నారు, సారాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే ఎక్సేంజ్ పోలీసులకు తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు, సారా రహిత గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు, ఈ దాడుల్లో ఎక్సేంజ్ ఎస్సై జగదీష్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులుగా నరహరి సత్యనారాయణ,



**ఆత్మకూరు డిసెంబర్ 28 పల్లె వెలుగు** ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నరహరి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు, శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం సందరరేగా నంద్యాల జిల్లా కౌన్సిలర్ ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్, నంద్యాల జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ గుప్తా, నందికొట్కూరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వీర బొమ్మ నాగ సత్యనారాయణలు, ముఖ్య అతిథులుగా హాజరై అధ్యక్ష గౌరవ అధ్యక్షులు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా అందరి సమన్వయమై కృషి చేయాలని కోరారు, అనంతరం ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు నరహరి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలన్నారు, ఆర్యవైశ్య ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా అంకితభావంతో సైనికుడిలా పనిచేస్తానని అన్నారు, అందరికీ సహకారం సమన్వయంతో సంఘం అభివృద్ధికి కృషి చేసి మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు, ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అందుబాటులో ఉండి అండగా నిలిచి ఆర్యవైశ్య లు సంక్షేమభివృద్ధికి పోరాడుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# జాతీయ రహదారి విస్తరణకు సహకరించాలి



**కర్నూలు పల్లె వెలుగు** దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్ట్) నుండి నందికొట్కూరు రోడ్డు వైపు శ్రీ సాయి గార్డెన్స్ వరకు జాతీయ రహదారి విస్తరణకు ప్రజలు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు కోరారు. శనివారం చెక్‌పోస్ట్ సమీపంలోని సంతోష్ ఫంక్షన్ నందు రహదారి విస్తరణలో భూమి కోల్పోనున్న బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జేసి, కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 అడుగుల రహదారి నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నాయని, ఏవైనా అభ్యంతరాలు, మార్పుచేర్పులు, అభిప్రాయాలు ఉంటే తెలపాలని బాధితులను కోరారు. బాధితుల అభిప్రాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. భూమి కోల్పోయిన బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో జాతీయ రహదారుల ఈఈ శంకర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మద్దిలేటీ స్వామి ఆదాయం 5 లక్షల 35 వేల 95 రూపాయలు.



**బేతంచెర్ల డిసెంబర్ 28 పల్లె వెలుగు** . బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసి ఉన్న,లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం,ప్రముఖ వైష?వ పుణ్య క్షేత్రం అగు, శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవాలయంలో కొలువున్న శ్రీమద్దిలేటీ నరసింహ స్వామిని, శ్రీ మాహాలక్ష్మి అమ్మవార్లను, సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. భక్తులు వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు,తలనీలాలు మొదలగు ముక్కులు సమర్పించు కున్నారు.తద్వారా శ్రీ మద్దిలేటి నరసింహ స్వామిఅమ్మవార్ల సేవాటికెట్లు, లడ్డుప్రసాదములు, రూముల బాడుగలు తదితర రుసుముల ద్వారా ఈ శనివారం 5 లక్షల 35 వేల 95 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉపకమిషనర్ %ు%ఆలయ కార్యనిర్వాణాధికారి ఎం.రామాంజనేయులు తెలిపారు. ఇందులో తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరానికి చెందిన కమ్మరి విష?అను భక్తుడు శ్రీ మద్ది లేటీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలు ఈఓ రామాంజనేయులుకు అందించారని ఆలయ ఈవో శనివారం తెలిపారు.



## ఈ రోడ్లపై నిత్యం ప్రమాదాలే...

# స్పందించండి సార్...?



**శిరివెళ్ల :పల్లె వెలుగు** ఇటీవల కురిసిన వర్షాలకు శిరివెళ్ల నుండి రుద్రవరం ప్రధాన రహదారిలో ఆర్ అండ్ బి రోడ్ పూర్తిగా దెబ్బ తిన్నాయి.

దీంతో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడమే కాక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

శిరివెళ్ల , రుద్రవరం వెళ్లే మార్గంలో ఉన్న నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో రోజురోజుకే ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతింది.

ఈ రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రతిరోజు ఈ గుంతల దగ్గర ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. ప్రయాణికులు గాయాల పాలవుతున్నారు.

ఈ రోడ్డు దుస్థితిని పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం ఈ రోడ్లపై ఉన్న గుంతలను పూర్తి చేయాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# కొత్తూరు సుబ్బ రాయునికి 3.9 కేజీల వెండి నాగపడిగే వితరణ.



**నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామం డిసెంబర్ 29 పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రం. నంద్యాల జిల్లా పాణ్యం. మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 3 కేజీల 900 గ్రాముల వెండి నాగ పడిగెను శనివారము భక్తులు వితరణ జేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి యం రామక్రిష? తిలుపారు. బనగానపల్లె పట్టణానికి చెందిన మేడం వెంకట సుబ్బ మ్మ కుమారుడు సురేంద్ర శెట్టి సతీమణి సుప్రదీప్తి, రాఘవేంద్ర, శ్వేత, రాజేష్ రమ్య కుటుంబ సభ్యులు వారికి శ్రీస్వామి వారు ఇంటి ఇలవెల్పు ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా సుమారు 4 లక్షల విలువ గల 3 కేజీల 900 గ్రాముల వెండి నాగపడిగెను విరాళంగా ఆలయ అధికార సిబ్బందికి సమర్పించారు. వారికి ఆలయ మర్యాదలతో ఆస్వామి వారికి అభిషేకములు అర్చనలు విశేష పుజలు నిర్వహించి ప్రపాదము. అంద జేశారు. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన అర్చకులు దాత కుటుంబ సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959